స్తాయి. ఎంతటి గ్యారంటీ పొందిన పాదరక్షలైనా ఆ గులక రాళ్ళ త్రోవలో కంపెనీపేరును నిలబెట్టలేవు. గొడుగు చేతబట్టుకుని, గారడీవాడైనా త్రాటిమీద సునాయాసంగా నడిచిపోగలడుగానీ, కాళ్ళల్లో సత్తువలేనివాడు ఆ దారిలో నృత్యభంగిమలు ప్రదర్శించకుండా మాత్రం నడిచిపోలేడు.

ముత్యాలపల్లి దగ్గర మాత్రం - మెట్టచేల నడుమ ఒక ఫర్లాంగు పొడుగునా - అది 'వన్ వే ట్రాఫిక్'. బూబమ్మ చేతివ్రేలిక్రింద తయారైన సేమియా పుల్లలా-ఆ త్రోవ అక్కడ క్రొత్తరూపాన్ని సంతరించుకొంది. అటూ, ఇటూ గుబురుగా ముళ్ళచెట్లు. అది చీమలకు రాచబాట అవుతుందేమోగాని, మనుషులుమాత్రం అందులో నిరాటంకంగా రాకపోకలు జరుపలేరు... గుబురు పొదల నడుమ సాగిపోయే ఇటువంటి ఇరుకుదారిని గ్రామ్యభాషలో 'వోను' అంటారు.

...మట్టిబాటలో ఇటువంటి ఇబ్బంది ఏమీవుండదు. మలుపులుమాత్రం జ్ఞాపకం పెట్టుకుంటే - మూసిన కన్ను తెరవకనే ముందుకు సాగిపోవచ్చు. కానీ - గోర్పాడునుండి ముత్యాలపల్లి వరకు గల బండిబాటలో-ఎడ్లబండ్లో, సైకిళ్ళో తప్ప - కాలినడకతో పోయే నరుడు మాటువేసి చూచినా, కనిపించడు. మనుష్య సంచారమంతా ఆ కాలిబాటలోనే. ద్విపత్నీసమేతుడైన ముసలిరాజుగారు చిన్న భార్యమీదనే మోజుపడ్డట్టు - మనుష్యులు ఆ కాలిబాటనే ఉపయోగించుకొనడానికి కారణం లేకపోలేదు. పథికుని ముసలిరాజుగా, బండిబాటను, కాలిబాటను ఇద్దరు భార్యలుగా ఉపమించి

వెంకట్రామాపురం, హరిజనవాడలనుండి మనుషుల్ని ప్రోగుజేసుకుని, అనుకున్న పని ఆచరణలో పెట్టడానికి బయలుదేరాడు శివకామయ్య. ముత్యాలపల్లి మొగలో ఆగి, ఒక్క పొలికేక పెట్టాడు. కేకవినడం తరువాయి— దళనాయకుని సంకేతధ్వనివిని పరుగెత్తుకొచ్చే యుద్ధవీరుల్లా- ముత్యాలపల్లిలోనుండి ఒక పాతికమంది బిలబిలమంటూ వచ్చి, ముఠాలో కలిసిపోయారు. శివకామయ్య అందరికేసి పారజూచాడు. రానివాడల్లా ఒక్క జానకిరామయ్య మాత్రమే.... "పాపం జానకిరామయ్య వృద్ధుడు, పెళ్ళాం తప్ప, ఇంట్లో మరో దిక్కు—లేనివాడు. తాను రాలేడు; మరొకరిని పంపలేడు...." అనుకుని "బయల్దేరండి ఇక ..." అన్నాడు శివకామయ్య.

...ముత్యాలపల్లి నుండి ప్రారంభమయ్యే కాలిబాటకు తలలా—ఒక్క ఫర్లాంగు పొడవుతో 'వోను' మొదట్లోనేవుంది. మాట నొక్కగానే ఒక్కుమ్మడిగా తమపనులు నిర్వర్తించే యంత్రవిభాగాల్లా — అందరూ కార్యరంగంలోనికి దిగారు. ఎద్దుషంటి కింద గరికపోచలా వోను ఛిన్నాభిన్నమైపోతోంది. తూరుపు కొండమీదినించి పైకెగసిన సూర్యుని లేతకిరణాలలో — ఏదో ప్రగతిసూత్రాన్ని చాటే మహోజ్జ్వల సాంఘిక చిత్రంకోసం ఏర్పాటు చేయబడిన 'ఔట్‌డోర్ షూటింగ్'లా వుంది ఆ దృశ్యం...

...ఇదంతాచూచి, శివకామయ్య ఎందుకో తనలో తాను సగర్వంగా నవ్వుకున్నాడు.

ఆ గుంపులో ఒక క్రొత్తముఖం శివకామయ్యను ఆకర్షించింది. చారల పైజామామీద చారల చొక్కాతో వున్న ఆ అబ్బాయిని - దారితప్పి మనుష్యుల్లోకి వచ్చిన చారల జంతువుతో పోల్చవచ్చు. నుదుటిమీది కెగిరిపడు తోన్న నొక్కుల జుత్తుతో, ప్రత్యేకమైన వేషంతో కనిపించే ఆ యువకుడు బస్తీకి చెందిన వాడని - చూడగానే తెలుసు కున్నాడు శివకామయ్య. ఆ యువకుడు 'ఖడ్గపాణి'యై త్రోవకు ఇరుపార్శ్వాలలోవున్న లతా శ్రేణులను చీల్చి చెండాడుతున్నాడు. రాములవారికి ఉడుత సాయపడినట్లుంది- పాపం-అతడు పడుతూన్న శ్రమ. అతడెవరో తెలుసుకోవా లన్న కుతూహలం అంకురింపగా - చేతిలోని గడ్డపారను నేలలోనికి దిగవేసి, శివకామయ్య అతనిదగ్గరకు నడిచాడు.

"ఎవరి అబ్బాయి నాయనా నువ్వు?..."

ఆ యువకుడు తలెత్తి చూచాడు. "నేనాండీ... నేనాండీ..." తన పేరేమిటని అడిగిన పెండ్లి కొడుక్కు సమాధానం చెప్పలేక ముడుచుకుపోయే పెండ్లికూతురులా సిగ్గుపడిపోయాడు అతడు... "నేను... జానకిరామయ్య మాతాత!..."

"ఎట్టా?...జానకిరామయ్య మనవడు పెండ్లీడు కెదిగి పోయాడని నాకు తెలియనే తెలియదు..." అంటూ ఆశ్చర్య పోయాడు శివకామయ్య. ఏదో పొరబాటు జరిగిపోయిం దన్నంత తొందరగా - "నీ కెందుకు ? నీ కెందుకు ?... అవసరంలేని శ్రమ... ఆ కత్తి అక్కడ పారేయ్"... అన్నాడు.

నొక్క కామే తాను. చిత్తూరులో - ఇంటిబయట కీర్తినీ, ఇంటిలోపల కాంచనాన్ని . ప్రోగుచేసుకుంటున్న ప్లీడరు రాజారావు తన తండ్రి. 'రాజారావు సలహాలు! ఒక్కొక్క సలహా ఒక కోటి వరహాలు!...' అని తన ఇంటిముందు బల్ల వ్రేలాడగట్టిస్తే-"రాజారావు సలహాలు ఇంత చౌకా?" అని ప్రజలు ఆశ్చర్యపడడంలో ఆశ్చర్యంలేదు. కాని, తన విషయంలో మాత్రం తండ్రిగారి సలహా పనికిరాకపోయింది.. "ఇంకా చదువుకుంటానని మీ తాతయ్యతో జెప్పరా!..." అంటాడు ఆయన. చదువొక అగ్నిగుండం! తనను ఆ గుండంలోనికి త్రోసే పాపకృత్యం తాతయ్య చేతులమీదుగా జరగాలి... పట్ట పరీక్ష పూర్తిచేసేసరికి - ఏడుమట్లలోతు నీటిలో జారిపడిన సూక్ష్మ వస్తువును వెతికి, వెలికి తీసుకు వచ్చినట్లైంది తన పని... ఇంకా ఊపిరైనా పీల్చుకోలేదు- "మళ్ళీ దూకు, ఇంకా లోతుకెళ్ళు!" అనడం ఏమి భావ్యం? రాజారావుగారే మరొక సలహా ఇచ్చారు... "పోనీ - నీ కంత కష్టంగావుంటే - బి. ఎల్. తీసుకో.. బృందావన్ గార్డెనులో షికారులా పైలాపచ్చీసుగా గడిచి పోతుంది..."

తాతయ్య ఏమని సూచిస్తాడో తెలుసుకుని, ఒక పదిరోజులు పల్లెలో గడిపిపోదామని ముత్యాలపల్లికి వచ్చాడు తాను. "తాతయ్యా చదువు ఆపవద్దంటున్నాడు నాన్న. నువ్వేమంటావు?........." అని అడిగాడు. "చదువేమి చదువురా యింకా?... నాకు పదిహేనో ఏటనే పెళ్ళయి పోయింది... చదువుకు స్వస్తిజెప్పి, పెండ్లి జేసుకుని, పొలం పనులు చూసుకుంటూ ఇక్కడే ఉండిపో. కోటివిద్యలు

శాస్త్రం తీసుకోవడమే సంభవిస్తే—న్యాయశాస్త్ర గ్రంథాలలో ఆ వివరాలేమైనా వున్నాయేమో చూడాల...

తన దినచర్యలో ప్రధాన కార్యక్రమం, ఇలా సాగిపోతుండగా—కాలిబాటను గమ్యయోగ్యం చేసుకోవాలన్న 'దురుద్దేశం' గ్రామస్థులకు కలగడం—మధుమూర్తికి కాలి క్రింద సోపానాన్ని క్రిందికి లాగివేసినట్లుయింది. ఇక రేపో మాపో తాను స్వగ్రామానికి ప్రయాణం కావలసివున్నా—తనకు ఉల్లాసాన్ని, అవ్యక్తానందాన్ని ప్రసాదించే ఈ కార్యక్రమానికి ఇంతలోనే భంగం వాటిల్లడం తనకు ఇష్టంలేదు. అయినా—తన యిష్టాయిష్టాల ప్రసక్తి ఎవరికి కావాలి?...

సూర్యుడు ఆకాశమధ్య రేఖను దాటి, పశ్చిమ దిశాభాగంలోనికి ప్రవేశించేసరికి—కాలి బాటలోని యెగుడుదిగుళ్ళన్నీ చదునైపోయాయి. ఓను మటుమాయమైపోయి, ఆచోట రెండుబారల వెడల్పున చక్కని దారి వెలసింది.

* * *

తన మనస్సుకు ఇక్కడే మందిరంకట్టి, మధుమూర్తి మరునాడే చిత్తూరుకి వెళ్ళిపోవాలనుకున్నాడు. తనకు మల్లేనే ప్రకృతిసుందరిని విడవలేక విడిచి వెళ్ళిపోతున్న ఆ అస్తమయసూర్యుని పరికిస్తూ మాలతి రాకకోసం నిరీక్షించసాగాడు అతడు.

తీగలతో పోటీచేస్తూ వయ్యారంగా నడచివస్తోంది మాలతి. మధుమూర్తి. గొంతు సవరించుకుంటున్నాడు. మాలతి చేరువైంది. ముందుకు వెళ్ళబోతూ – అమ్మవారి

విగ్రహంముందు వినమ్రుడై వున్న భక్తశిఖామణిలా దారి ప్రక్కనసిలబడివున్న మధుమూర్తికేసిఒక్కచూపుమాసింది. మధుమూర్తి ఇదే తరుణంగా భావించి, "ఏమండీ నేనుమీతో మాట్లాడటం యిదే ప్రథమం. శ్రమ అనుకోకుంటేఒక మాట అడగాలనుంది..." అన్నాడు మందహాసవదనంతో.

ఆమెఆగలేదు. కానీ, గమనవేగాన్నితగ్గించి, 'ఏమి' టన్నట్లు అతనివైపు చూచింది.

"నేను ఎంత ప్రయత్నించినా-నోటిమాటైనా మాటాడక దూరదూరంగా ఉండిపోతున్నారు. నన్నుగూర్చి తెలుసుకోవాలన్న కుతూహలమే మీకు లేదా?...." అన్నాడు మధుమూర్తి.

"తెలుసుకోవలసిన అవసరమేమీ లేదుగనుక!...."
అనేసి, ఆమె సూటిగా ముందుకెళ్ళిపోయింది.

తప్పుచేసిన పిల్లవానివీపున మోగిన అయ్యవారి పిడిగ్రుద్దులా - ఈమాట మధుమూర్తి హృదయాన్ని తాకింది. అతని మనస్సు సిగ్గుతో తల్లడిల్లిపోయింది.

* * *

ఆరాత్రి భోంచేసి, ఆరుబయట మంచంమీద వెల్లికిలాపడుకొని, ఆకాశంలోనికి చూస్తూ ఆలోచనామగ్నుడై వున్న సమయంలో — "ఏమిరా, ఏమాలోచించావు?" అంటూ ఉపక్రమించాడు జానకి రామయ్య.

మధుమూర్తి నోరు విప్పలేదు.

జానకిరామయ్య భావగర్భితంగా నవ్వాడు. "అంతా నాకు తెలుసులేరా. చెప్పడానికి సంకోచమెందుకూ? నేనూ ఒకకంట కనిపెడుతూనేవున్నా నీ వ్యవహారం!"

"అబ్బే! ఏముంది? ఏమీలేదే!..."అన్నాడు మధుమూర్తి తొట్రుపాటుతో.

"తొట్రుపడతా వెందుకూ?... తప్పు నీదిగాదు. వయస్సుది. నేనూ అంతేలేరా బాబూ - మీ అమ్మమ్మ మెడలో ఆ మూడుముళ్ళూ వేసేంతవరకు నాకూ నిద్ర పట్టలేదు..." అన్నాడు జానకిరామయ్య-ఇంటిలోపలి తన భార్యకు వినిపించేటంత బిగ్గరగా.

ఆయన మళ్ళీ కొనసాగించాడు...."అయినా నీ వివేకానికి మాత్రం మెచ్చుకోవలసిందే!... సరేలే! రేపు నువ్వెళ్ళు!...శివకామయ్యతో మాట్లాడి మీ నాన్నకు ఉత్తరం వ్రాస్తా..."

మధుమూర్తి సంభ్రమసాగరాన్ని తరించి గట్టున బడేసరికి-ఆనందోద్యానం అతనికి స్వాగతంపలికింది ఆ ఉద్యానవనంలో విహరిస్తూ, అతడు మరునాడు చిత్తూరుకి వెళ్ళిపోయాడు.

* * *

'ఘణఘణ' మువ్వల సవ్వడితో-బండిబాట వెంబడి-పాకాలలో రైలందుకోవాలన్న ఆతురతతో బిరబిర సాగిపోతున్నాయి రెండెడ్లబండ్లు. మొదటి బండిలో నవ వధూవరులు, ఒక పదేండ్ల అమ్మాయి కూర్చున్నారు. పల్లె

లాడిపోయింది. ఆ కుదుపులో మధుమూర్తి భుజంమీద పట్టు అంగవస్త్రం జారి క్రిందపడింది.

మాలతి ముఖంలో చిరునవ్వు మెరిసింది. "కిట్టయ్యా! బండి ఆపు!... కింద అంగవస్త్రం పడిపోయింది. దిగి తీసుకురా!..." అంది. కిట్టయ్య బండి ఆపాడు. బండి వెనుక ముప్పై గజాలదూరంలో పడివున్న అంగవస్త్రం కోసం వెళ్ళాడు. ఇంతలో మాలతి ముందుకు జరిగి, పగ్గాలను చేతికి అందుకుని, ఎడ్లను ఒక్కసారి అదలించేసింది. ఎడ్లు మెడలు ముందుకుసాచి, పరుగు లంకించుకొన్నాయి. అంగవస్త్రం చేతబట్టుకొని కిట్టయ్య "మాలతమ్మో... మాలతమ్మో..." అంటూ వెంటబడ్డాడు. అయినా బండిని అందుకోవడం వాడికి అశక్యమైపోయింది. మంచెమీద నిలబడి పిట్టలు తోలుతూ పడుచుపిల్ల విసరిన వడిసెల రాయిలా బండి రివ్వున కనుచూపుదూరానికి వెళ్ళిపోయింది.

ఆమె నైపుణ్యానికి మధుమూర్తి ముగ్ధుడైపోయాడు. బండిలో బండివాడు లేడు. సరసాలకు పరిహాసాలకు తాళం కాయలా ఉన్న ఒక్క అడ్డంకీ తొలగిపోయింది. పకపక నవ్వుతూ, బావనంటిపెట్టుకొని వున్న తన చెల్లెలు సుమతికి కనుసైగ చేసింది మాలతి. ఆ కనుసైగకోసమే వేచిఉన్న సుమతి _ తన చేతిలోని కథలపుస్తకంలో నుంచి ఒక కాగితాన్ని బయటకుతీసి, "బావా! నువ్వు ఇది చదవాలని అక్కగారి హుకుం!" అంటూ దాన్ని మధుమూర్తి చేతికిచ్చింది.

"కొంటె అబ్బాయిగారికి___

మా ఊరినుంచి పొనుకు ఒక చక్కని బండి బాట ఉంది. కానీ - మనుష్యులది అడ్డుదారి వెతికే స్వభావం. అందరూ ముళ్ళూ, రాళ్లూ త్రొక్కుకుంటూ, కాలిబాటలో గమించడానికి కారణం అదే! దూరం మరికొంత ఎక్కువైనా, బండిబాటవెంట సాగిపోతే గమ్యస్థానం సునాయాసంగా చేరుకోవచ్చు...

తమరు తొందరపడి వక్రమార్గాన్ని అనుసరించబోయారు. ప్రయోజనం అటుండనిచ్చి, అది అనర్థాలకే ఎక్కువ ఆస్కారమౌతుంది. ఇది అర్థమైతే-అప్పట్లో నేను నిర్లిప్తత వహించడానికి కారణం కూడ అర్థమౌతుంది. సహజీవనమే గమ్యమైతే - ఆ గమ్యాన్ని చేరుకోడానికి పెద్దలు ఏర్పరచిన రాచబాట ఉండనేవుంది. రాయబారాలు, మాటలూ మంతనాలూ, పెండ్లిచూపులు, తాంబూలాలు మొదలైనవన్నీ మజిలీలుగాగల ఈ మార్గం పథికుని ఓపికను పరీక్షించవచ్చు, గమ్యం చేరుకోవడం ఆలస్యం కావచ్చు- అయినా పోవలసిన త్రోవమాత్రం యిదే!... ఈ మార్గానుసరణలో - సత్ఫలితం కానరావచ్చు. కానరాకపోవచ్చు... దుష్ఫలితాలూ అనర్థాలూ మాత్రంవాటిల్లవు. ఈనీతికిబద్ధురాలై వుండాలన్నసంకల్పమేతప్ప-మనస్సులోఏటువంటిదురభిప్రాయమూ లేదని మనివి!... అంతరంగంలోని ఇష్టతకు ఈ వివాహమే తార్కాణం!..."

